శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కావలి, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త** కావలి, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, నాయకులకు, కార్యకర్తలకు మకర సంక్రాంతి శుభాకాంక్షల్ని కావలి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాలరెడ్డి తెలిపారు. భోగి భోగ భాగ్యాలతో, సంక్రాంతి సిరి సంపదలతో ఆనందంగా వుండాలని వంటేరు కోరారు.

## రాష్ట్ర స్థాయి జూనియర్ ఎడ్ల జట్టు విజేత శ్రీ ఆంజనేయం



కోవూరు జనవరి 14 ప్రభాతవార్త : కోవూరు మండలం కొత్తూరు గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా రైతు సమన్వయకమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల పోటీల్లో ప్రథమ స్థానాన్ని చెర్లో సంఘం గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయం ఎడ్ల జట్టు కైవసం చేసుకుంది. వీరికి మొదటి బహుమతిగా దివంగత నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు సోమశేఖర్‌రెడ్డి 12,116లు, వెండికప్పు అందజేశారు. ద్వితీయ బహుమతి సాధించిన జయశ్రీ ఆంజనేయస్వామి జట్టుకు సిగినం ఆదిశేషయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆదినారాయణచే 8,116లు అందజేయగా దివంగత సాయం వరదయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కృష్ణచైతన్య సహకారంతో కుటుంబ సభ్యులు నాగార్జున, నిఖిల్ అందజేశారు. మూడవ బహుమతి గంగపట్నం గ్రామానికి చెందిన పంచాల మోక్షితారెడ్డి ఎడ్ల జట్టు కైవసం చేసుకోగా గడ్డం చిన్న వెంగలరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు 6,116లు అందజేయగా వెండికప్పును కైలాసం పద్మావతమ్మ జ్ఞాపకార్థం భర్త గోపాల్‌రెడ్డి అందజేశారు. నాల్గవ బహుమతి కోవూరుకు చెందిన చెన్నకేశవస్వామి జట్టు కైవసం చేసుకోగా వారికి 5,116లు కోవూరు బండ్ల సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. గెలుపొందిన విజేతలకు ఏసీసీ అధినేత అనపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఊహించని రీతిలో ప్రేక్షకులు హాజరుకావటంతో నిర్వాహకులు ఆనందంతో పొంగిపోయారు.



# ఘనంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు ప్రారంభం

**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు రోడ్డులో ఉన్న అరవింద రైసుమిల్లు ప్రాంతంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా శనివారం రాష్ట్రస్థాయిలో ఎడ్ల ప్రదర్శన పోటీలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మైథిలీ థియేటర్ అధినేత వేమారెడ్డి వినీత్‌రెడ్డిలు, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రాదాయలకు పెద్ద పీట వేసిందన్నారు. గత మూడు దశాబ్దాగా కోవూరు రైతు సమన్వయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఈ ఎడ్ల పోటీలు నిర్వహించడం ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్సాహంగా ప్రకాశం, చీరాల, తదితర ప్రాంతాల నుంచి కూడా రైతులు ఉత్సాహంగా రావడం జరుగుతుందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ పోటీలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న రైతు సమన్వయ సంఘాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోవూరు రైతు సమన్వయ కమిటీ సంఘం సభ్యులు, మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, దేవిరెడ్డి సురేష్‌రెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్ రెడ్డి, తాటిపర్తి విజయకుమార్ రెడ్డి, ఎం. రమణారెడ్డి, చిన్నయ్య, విజయసాయిరెడ్డి, ఉన్నారు.



# మర్రిపాడులో సంక్రాంతి క్రీడా పోటీలు

మర్రిపాడు, జనవరి14ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో గంగవరపు నామానాయుడు, మందాడి నర్సింహుడు నాయుడు జ్ఞాపకార్థం సంక్రాంతి క్రీడా పోటీలను శనివారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బీబీజాన్ రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని గంగవరపు శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలు మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రీడల వలన మానవసంబంధాలు మెరుగుపడతాయన్నారు. వాలీబాల్, షటిల్ తదితర పోటీలు జరిగాయి . ఈ పోటీల్లో వాలీబాల్ 10, కబడ్డీ 10, షటిల్ 15 మొత్తం 35టీమ్‌లు పాల్గొన్నాయని గంగవరపు శ్రీధర్‌నాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసరపంచ్ గంగవరపు చెన్నప్పనాయుడు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్‌ప్రసాద్, నాయబ్, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, ఆదికట్ల పుల్లయ్య, గంగినేని కొండల రావ్, గంగినేని శ్రీనివాసులునాయుడు, సోమల మాధవరెడ్డి, నాగిరెడ్డి, హరి , కంద్రిక మాజీ సర్పంచ్ మండవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .



## కోడిపందాల స్థావరాలపై దాడి



వింజమూరు, జనవరి14ప్రభాతవార్త:వింజమూరు పంచాయతీ లోని మోటచింతలపాళెం సబ్‌స్టేషన్ పరిధిలో కోడిపందాల స్థావరంపై వింజమూరు ఎస్ఐ జంపానికుమార్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి8500రూపాయల నగదు, ఒక కోడిపుంజును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సాల్మన్, కానిస్టేబుల్ నారాయణ, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఇండియా సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి



ఉదయగిరి జనవరి 14 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలోని ఆవరణంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు ఆల్ఇండియా 17 వ మహాసభను జయప్రదం చేయాలని ఉదయగిరి సిఐటియు ఆఫీస్ నందు జిల్లా నాయకులు గడ్డం నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు, సిఐటియు నాయకులు మాట్లాడుతు ఈ నెల 18 నుండి 22 వరకు బెంగుళూరులో జరిగే ఆల్ఇండియా సిఐటియు మహాసభను జయప్రదం చేయాలని వారు కోరారు. వైసిపి ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో నెంబర్ 1 ని రద్దు చేసి సభలు, సమావేశాలు, ర్యాలీలు యదావిధిగా జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. న్యాయమైన కోర్కెలపై చేపట్టే ధర్నాలను నాయకులపై అక్రమ అరెస్టులు నిర్బాంధాలు చేపట్టడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఈకార్యక్రమంలో సిఐటియు ప్రజాసంఘనాయకులు పాల్గోన్నారు.

## కోడిపందెలా స్ధావరాలపై దాడులు



సీతారామపురం జనవరి 14 ప్రభాతవార్త కోడి పందెలా స్ధావరాలపై పోలీసులు దాడి చేయగా 9 మందిని ఎస్ఐ కిషోర్‌బాబు అదుపులోకి తీసుకున్నారు. శనివారం మండలంలోని అయ్యవారిపల్లి, వడ్లవారిపల్లి, గ్రామాల సమీపంలోని అడవి ప్రాంతంలో తరచు కోడిపందెలు నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. ఘటనా స్థలంలో కోడి పందాలు నిర్వహిస్తున్న వారిలో 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 5 కోళ్ళు, 6 మోటార్‌బైకులు, 3350 రూపాయాలు నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా కోడి పందెలు ప్యాకాట వంటి అసంఘూక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే తమ దృష్టికి తీసుకొని రాలని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కోనలో వైభవంగా గోధా దేవి కళ్యాణం



పెంచలకోన(రాపూరు), జనవరి 14 ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం భోగి పర్వదినాన్ని పురష్కరించుకోని గోధా దేవి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం సంధర్బంగా శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి మాసం పాటు తిరుప్పావై నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గోధా ఆలంకారం నిర్వహించి వేదపండితులు వేదమంత్రోచ్చరణల మద్య స్వామి, అమ్మవార్లకళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి కోనలో క్షేత్రోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇఓ జె. వెంకటసుబ్బయ్య తదితరులున్నారు.



## రాపూరులో వైభవంగా అయ్యప్ప మకరజ్యోతి



రాపూరు, జనవరి 14 ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో శనివారం సాయంత్రం శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి మకర జ్యోతి వెలిగించారు. శభరిమలలో స్వామి వారిమకర జ్యోతి సందర్బంగా ఉదయం స్వామి వారికి ఆలయంలో ప్రత్యేక అభిషేకం, పూజులు నిర్వహించారు. సాయంత్రం11 కిలోల కర్పూరంతో స్వామి వారికి జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులుఆలయానికి చేరుకోని అయ్యప్ప శరణ ఘోషచేస్తూ స్వామివారి జ్యోతి కార్య క్రమంలో పాల్గోని, జ్యోతిని దర్శించుకోనిపూజలు నిర్వహించారు.

## క్రికెట్‌జట్టుకు టీషర్ట్స్ పంపిణీ



చేజర్ల, జనవరి14ప్రభాతవార్త:మండల కేంద్రమైన చేజర్లలో జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ లో పాల్గొనే క్రికెట్ జట్లకు పలు కంపెనీల వారు టీషర్ట్‌లను బహూకరించారు . ఇందులో భాగంగా ఆదూరుపల్లిలోని అమరాన్ బ్యాటరీస్ షాప్ యజమాని ఎస్.కె.మస్తాన్ గొల్లపల్లిక్రికెట్‌జట్టుకు టీషర్ట్స్‌ను బహూకరించారు . ఆత్మకూరు బజాజ్ కంపెనీ డీలర్ శ్రీనివాసులు కొన్ని జట్లుకు వారి కంపెనీతరపున టీషర్ట్స్‌ను అందజేశారు. మండల స్థాయిలో జరుగుతున్న ఈపోటీల్లో 30జట్లుకు పైగా తలపడనున్నాయి. దివంగతమంత్రి మేకపాటి గౌతంరెడ్డి స్మారకార్ధం ఎంజీఆర్ క్రికెట్ టోర్నమెంట్‌సను నిర్వహిస్తున్నారు.

## ఘనంగా భోగి పండుగ



**గుడ్లూరు, జనవరి 14, ప్రభాతవార్త** మండలంలో ఘనంగా భోగి పండుగ నిర్వహించారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే హిందువుల పెద్ద పండుగ సంక్రాంతి అని చెప్తారు. ఈ పండుక్కు వలస పోయిన కూలీలతో సహా సొంత గ్రామాలకు వచ్చి గ్రామస్థులతో వేడుకలు చేసుకుంటారు. సంక్రాంతి వచ్చిందంటే చాలు పల్లె గ్రామాలు కళకళలాడిపోతాయి. ఇప్పటికే గ్రామాల్లో ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు, కుర్చీలాటలతో పాటు అనేక హిందు సంప్రదాయకమైన కుస్తీ పోటీలతో సహా ఇతర పోటీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలో అయితే కబడ్డీ పోటీలు 50 సంవత్సరాలు నిండిన వారు కూడా కబడ్డీలో పాల్గొనడం ఇక్కడి అనవాయితీ. గుడ్లూరు అంటేనే కబడ్డీకి మంచి పేరుంది. ఆ పేరుని పోగొట్టుకుండా ఇప్పుడున్న యువత కూడా అదే రీతిలో పోతున్నారని అనేక మంది పూర్వీకులు చెబుతు ఉంటారు. ముఖ్యంగా గుడ్లూరు మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా హిందు సాంప్రదాయంతో కూడిన ఆటల పోటీలను నిర్వహించుకుంటూ ముందుకు పోవడం మండలానికి మంచి పేరు తెచ్చిందని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా గుడ్లూరు మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగట్లేదని పలువురు తెలుపుతున్నారు. ఇదే గుడ్లూరు గొప్పతనం అని కూడా పలువురు అంటున్నారు.

# ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు





కోవూరు జనవరి 14 ప్రభాతవార్త కోవూరులోని కొత్తూరురోడ్డు ప్రాంతంలో అరవింద రైసుమిల్లు సమీపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. మొత్తం 35 జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు ఈ ప్రాంతానికి చేరుకొన్నారు. యువత కేరింతలు, రైతు హుషారు మధ్య ఈ పోటీలు ఆద్యాంతం ప్రతి ఒక్కర్ని కనువిందు చేశాయి. మూడు కిలోమీటర్ల దూరాన్ని ఏ జట్టు అయితే తక్కువ సమయంలో వస్తుందో దీనికి ప్రథమ బహుమతి, వెండి కప్పు నగదు పారితోషకం ఉండటంతో దీనిని సాధించేందుకు ఎడ్ల జట్టు నిర్వాహకులు పోటీలు పడ్డారు. చెట్ల మీద, ఎక్కడ చూసిన అభిమానులే దర్శనమిచ్చారు. గత 35 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎడ్ల పోటీలను నిర్వహిస్తున్నారు. . ప్రతి సంవత్సరం భోగి పండుగ సందర్భం గానే ఈ పోటీల్ని నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు డి. వెంకటేశ్వరరావు, సుబ్బారావు, ఏఎస్సై సత్యనారాయణ, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సంక్రాంతి సంబరాలలో బియంఆర్



**అల్లూరు, జనవరి 14 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు స్వగ్రామమైన ఇస్కపల్లిలో శనివారం సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. ముందుగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు వేశారు. బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆయనను కలిసేందుకు పార్టీ నాయకులు, సన్నిహితులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. దేవరాల సుబ్ర మణ్యం, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, బీద రమేష్‌యాదవ్, ఊటుశ్రీకాంత్‌రెడ్డి, మునిరాజా, మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్త లు, సన్నిహితులు పాల్గొన్నారు.

## చీకటి జీవో పత్రాలు బోగి మంటలలో



**ఉదయగిరి జనవరి 14 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని యాదవ వీధిలో బోగి పండుగ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ చింతనబోయిన భయాన్న టిడిపి మండల నాయకులతో కలిసి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన చీకటి జీవో నెంబర్ 1 పత్రాలను బోగిపంటలలో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రశ్నించే ప్రజల గుంతును నొక్కేందుకు తీసుకొని వచ్చిన చీకటి జీవో దుర్మార్గమని అన్నారు. అనంతరం సైకో పోవాలి-సైకిల్ రావాలి అనే ప్లేకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. జగన్‌పాలనలో నలుగురు కలిసి స్వేచ్ఛగా తిరిగేందుకు వీలు లేకుండా చీకటి జీవోను తీసుకొని వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే అ జీవోను హైకోర్టు సస్పెండ్ చేసిందని అన్నారు. రాష్ట్రంలో దళితులపై అణగారిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ప్రభుత్వం పోలీసులతో కలిసి ప్రజాస్వామ్యాన్ని కూనిచేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, టిఎన్‌ఎస్ఎఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో ఆటలపోటీలు



**ఉదయగిరి జనవరి 14 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని బండగానిపల్లి పంచాయితీలో కృష్ణారెడ్డిపల్లిలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్‌వై ఏర్పాటు చేసిన క్రికెట్‌ను రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 13 సంవత్సరాలుగా మండలంలో ఎవ్వరికి సాటిలేని విధంగా ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్‌వై యువతీ యువకులకు గ్రామ మహిళలకు ,విద్యార్థులకు క్రికెట్, కబాడి ముగ్గుల పోటీలు నిర్వహిస్తు అందరి మన్ననలు పొందు తున్నారని అన్నారు. యువత సంక్రాంతి సంబరాలను ఆనందోత్సహాలతో జరుపుకోవాలని జరిగే పోటీలను స్నేహల పూరితంగా పూర్తి చేసుకొని పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సుదాకర్‌రెడ్డి, కొండారాజారెడ్డి, అల్లూరు రవీంద్రారెడ్డి, దేవసాని శ్రీనివాసులురెడ్డి, ఎస్ఎఫ్ఐ డివిజన్‌సెక్రటరీ మండల అద్యక్ష కార్యదర్శులు కాకు కృష్ణా, నరేష్ మదు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఎమ్మార్పీఎస్ బహిష్కృత నేతలు దందాలకు పాల్పడితే అరెస్టులు చేయిస్తాం ఎమ్మార్పీఎస్ నేతల హెచ్చరికలు



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ నేత మందాకృష్ణ మాదిగ ద్వారా బహిష్కృతానికి గురైన నాయకులు దందాలకు పాల్పడుతూ, అధికారులను బెదిరిస్తున్నారని అటువంటి వారిపై కేసులు పెట్టించి అరెస్టులు చేయిస్తామని ఎమ్మార్పీఎస్ నేతలు హెచ్చరికలు చేశారు. కావలి ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చేవూరు కిరణ్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అక్కిలిగుంట ఏసురత్నం మాదిగ, మండల ఇన్‌చార్జ్ కత్తి శివయ్య మాదిగ, సీనియర్ నాయకుడు చేవూరు వరప్రసాద్ మాదిగలు పాల్గొని మాట్లాడారు. ఎటువంటి ఉద్యమ నేపథ్యాలు లేకుండా ఎపి ఎమ్మార్పీఎస్, స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ అని వివిధ రకాల పేర్లతో అధికారులను బెదిరించి దందాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం హనుమకొండపాళెం గ్రామానికి చెందిన ఎలికా చంద్రశేఖర్ కొన్ని సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ నాయకుడు అని చెప్పుకుంటూ దందాలు చేస్తున్నాడని తెలిపారు. ఇటీవల కావలికి చెందిన ఫారెస్ట్ ఆఫీసర్‌ని బెదిరించిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎమ్మార్పీఎస్‌కి ప్రజల్లో వున్న అభిమానం, ఉద్యమ నేపథ్యం వుండటంతో ఎమ్మార్పీఎస్ పేరుతో అధికారులను బెదిరించి దందాలు సాగిస్తున్నాడన్నారు. ఎమ్మార్పీఎస్ పేరును అడ్డంపెట్టుకొని ఎవరైనా అధికారుల దగ్గరకు వచ్చి బెదిరించి డబ్బులు వసూలు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. అలాంటి వ్యక్తులపై కేసులు పెట్టించి అరెస్ట్ చేయిస్తామని వారు హెచ్చరికలు చేశారు. అధికారులు కూడా గమనించాలని కోరారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర నాటికను జయప్రదం చేయండి



**మనుబోలు, జనవరి 14 ప్రభాతవార్త:** ఈ నెల 17వ తేది సాయంత్రం 6 గంటలకు కొండుపాలెం వీరంపల్లి పంచాయతీలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర నాటికను జయప్రదం చేయాలని అంబేద్కర్ యూత్ నాయకులు బండ్ల హరి, భాస్కర్, జి.శశికుమార్, సి.హెచ్.సుధాకరయ్య, పి.ప్రసాద్‌లు కోరారు. ఈ నాటికకు సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను మనుబోలులో శనివారం విడుదల చేసి మాట్లాడారు. అంబేద్కర్ జీవితం కొన్ని వర్గాల ప్రజలకే చెందింది కాదని అన్ని వర్గాలకు చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతం యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రమేష్‌బాబు, బ్లూవింగ్స్ ఫౌండర్ పులి మల్లికార్జునరావు, తదితరులు పాల్గొంటారని తెలిపారు. అంబేద్కర్ జీవిత చరిత్రపై జరిగే నాటికను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, శివరామకృష్ణ, సురేష్, మురళి, ఆదిశేషు, ప్రసాద్, సాయి, వీరయ్య, మనుబోలు మండలంలోని యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అల్లాబక్షు కుటుంబానికి ఆర్థికసాయం



**ఆత్మకూరు, జనవరి14ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 16వ వార్డుకు చెందిన అల్లాభక్షు కుటుంబానికి ఆత్మకూరు నియోజకవర్గ సచివాలయం ఉద్యోగులు, వార్డ్ వాలంటీర్స్, ఎంప్లాయిస్‌యూనియన్ తరపున 10వేల రూపాయలను నగదు అందజేశారు. సచివాలయం ఉద్యోగుల జిల్లా వైస్‌ప్రెసిడెంట్ షేక్ ఖాదర్‌వలి మాట్లాడుతూ ఇటీవల సోషల్‌మీడియా లో వచ్చిన అల్లాబక్షు కుటుంబ సభ్యుల అభ్యర్థనను చూసి సచివాలయం ఎంప్లాయిస్ , వాలంటీర్స్ తరపున ఈ నగదును అందజేసినట్లు తెలిపారు. సచివాలయం ఎంప్లాయిస్ ఐకమత్యంతో ఇలాంటి కుటుంబాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రఘు, మస్తాన్, వాలంటీర్‌సైదుల్లా పాల్గొన్నారు .

# సంతపేట నిరాశ్రయుల కేంద్రంలో అన్న, వస్త్రసదానం

**నెల్లూరుటౌన్, జనవరి 14, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని సంతపేట, పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న నిరాశ్రయ వృద్ధుల కేంద్రంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని భోగి పండుగ రోజైన శనివారం కోలా రవి దంపతులు వస్త్రదానం, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలైన ఆ దంపతులు మాట్లాడుతూ ప్రతి యేటా పండుగ సందర్భంగా తమకున్న దానిలో ఎలాంటి ఆధారం లేని నిరుపేదలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పండుగ పూట తమతో పాటు అందరూ సుఖసంతోషాలతో ఉండాలనే ఏకైక లక్ష్యంతో తాము పేదలకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరాశ్రయులకు తన వంతు సహాయం అందించడంలో తమకెంతో సంతృప్తి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి కుటుంబసభ్యులు సుప్రియ, అచ్యుత్, పర్ణిక, స్నేహితులు చేజర్ల సుధాకర్, పరిమళ, విశ్వనాధం, మురళీ తదితరులు పాల్గొన్నారు.



# మెట్టుకూరు ధనుంజయ రెడ్డికి నాయకుల సత్కారం

**రాపూరు, జనవరి 14 ప్రభాతవార్త:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని, రాపూరు యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డిని శనివారం రాపూరు మండలంలోని పలువరు వైసిపి నాయకులు ఘనంగా సత్కరించారు. సంక్రాంతి పండుగకుతానంచర్ల గ్రామంలోని వారి స్వగృహానికి వచ్చిన మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని, చెన్ను బాలకృష్ణా రెడ్డిని, పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిని మండలంలోని నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకోని శాలువాలు కప్పి, బోకేలు అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలను తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల వైసిపి కన్వీనర్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, నాయకులు మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, కూకాటి పెంచలయ్య, యంపీటీసి పోలంరెడ్డి పెంచల రెడ్డి, తూమాయి సర్పంచ్ పైడిపూల చంద్రమోహన్, గిలకపాడు సర్పంచ్ అమర్ నాద్ రెడ్డి, నాయకులు య.వినయ్ రెడ్డి, మాజీ యంపీపీ ఐ సుర్యప్రకాష్, పెద్ద ఎత్తున పలు గ్రామాల సర్పంచ్‌లు, యంపీటీసీలు వున్నారు.



# చల్లా యానాదుల కుటుంబాలకు సోమిరెడ్డి ఆర్థిక సాయం

**తోటపల్లిగూడూరు, జనవరి 14, ప్రభాతవార్త:** మాజీ మంత్రివర్యులు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శనివారం కోడూరు పంచాయతీలోని 18 చల్లా యానాదుల కుటుంబాలకు సంక్రాంతిని పురస్కరించుకుని రూ.5వేల వవిలువ కలిగిన బియ్యం, దుప్పట్లు, చిన్నపిల్లలకు దుస్తులు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ మందికి రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు లేవన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి వీరికి అవసరమైన వసతులు కల్పిస్తామన్నారు. జిల్లాలోని కార్పొరేట్ సాఫ్ట్‌వేర్ సంస్థలు, కంపెనీల ద్వారా గిరిజనులకు జీవనాధారం, ఇంటి నివేశనా స్థలాలు, గృహ నిర్మాణాలు చేపట్టేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనుల పిల్లలు బాగా చదువుకోవాలని, వారి విద్య విషయంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మల్లికార్జునపురం గ్రామం తాను దత్తత తీసుకుని వారి అవసరాలు తీర్చగలిగినట్లు తెలిపారు. తన హయాంలో కోడూరులో బాలికల గురుకుల కళాశాల ద్వారా పేద వర్గాలకు విద్యావకాశాలు కల్పించామన్నారు. తన కుమార్తె సింధు కుమారులు నిమ్మ నరేన్‌రెడ్డి, నిమ్మ ధర్‌రెడ్డిలు తోటి గిరిజనుల చిన్నారులతో ఆప్యాయంగా పేరుపేరునా పలకరించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డికి టీడీపీ శ్రేణులు అధిక సంఖ్యలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్.సురేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్, మాజీ ఎంపీటీసీ బైనబోయిన శ్రీనివాసులు, వీరబోయిన రమేష్, సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కోడూరు శ్రీనివాసులుంరెడ్డి (వరిగొండ చినబాబిరెడ్డి), కొణతం రఘు, మైనారిటీ నాయకులు షేక్ అబూబకర్, ఆవుల మునిరత్నం, రామాంజనేయులు, కొమారి శ్రీనివాసులు, స్థానిక మత్స్యకార ప్రతినిధులు పాల్గొన్నారు.



# సిపిఎం ఆధ్వర్యంలో జిఒనెం 1 కాపీలు దగ్ధం

**ఆత్మకూరు, జనవరి14ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జిఒనెంబర్1 కాపీలను దగ్ధం చేశారు. సిపిఎం నేతలు, పార్టీ అనుబంధ సంఘాలైన ఆవాజ్, రైతుసంఘం , ప్రజా సంఘాల నాయకులతో కలసి ప్రభుత్వం ఇటీవల సభలు, సమావేశాలను నిషేధిస్తూ విడుదల చేసిన జిఒనెంబర్1 కాపీలను ఆత్మకూరులోని బిఎస్ఆర్ సెంటర్‌లో దగ్ధం చేశారు. ప్రజా సమస్యల పట్ల తమ పార్టీ ఎన్నో పోరాటాలు ప్రజా అవసరాలకోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టిన పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూను ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు, పార్టీ కౌలురైతుల సంఘం నాయకులు లక్ష్మీపతి, సిపిఎం రైతు సంఘం నాయకులు లక్కుప్రసాద్, ఆత్మకూరు మున్సిపాల్టీ మాజీ వైస్ ఛైర్మెన్ సందాని, ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్దానిబాషా తదితరులు పాల్గొన్నారు .

# వాడవాడలా ఘనంగా భోగి మంటలు













## కోడిపందెలాకు సిద్ధమైన పందెంరాయిళ్ళు

**ఇందుకూరుపేట జనవరి 14 ప్రభాతవార్త** సంక్రాంతి పురస్కరించుకొని కొడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ శాఖ హెచ్చరిక జారీ చేస్తున్నపట్టికి ఇందుకూరు పేట మండలానికి చెందిన పందెం రాయుళ్లు ఆవేమి లెక్క చేయకుండా వివిధ జాతుల కోళ్ళను దిగుమతి చేశారు.పందెలు ఆడేందుకు అన్ని సన్నాహాలు ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.గతంలో కూడా ఈ పందెలు ద్వారా కొట్లాది రూపాయాలు చేతులు మారి కొన్ని కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయిన దాఖలాలు ఉన్నాయి. కోళ్ళకాళ్లకు కత్తులు కట్టకూడదన్న న్యాయస్దానం ఉత్తర్వలు కూడా లెక్క చేయకుండా మానవత్వం మరచిపోయి మూగా జీవాలను పందెలకు పెట్టి, మద్యం మత్తులో వికృతానందం పొందాలన్న రీతిలో పందెరాయుళ్ళు వ్యవహారిస్తున్నారు.స్దానిక ప్రజలు కోడిపందెలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.పందెరాయుళ్లకు కొందరు స్దానిక నేతల అండదండలు ఉన్నట్లు తెలుస్తోంది. స్దానిక నేతలు వత్తాసు పలకడంతో పందెలకు భరి తెగిస్తున్నట్లు తెలుస్తుంది.ఈ విషయంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పండుగ సమయంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన అవసరతం ఎంతైనా వుంది.

## కావలి డివిజన్ గౌడ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కావలి రూరల్, జనవరి 14 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని గౌడ సంఘ కార్యాలయంలో శనివారం కావలి డివిజన్ గౌడ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ని డివిజన్ అధ్యక్షులు పంది పెనుగొండయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెనుగొండయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ్లందరూ ఐక్యమత్యంతో వుండి గౌడ సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా గౌడ సంఘం నూతన క్యాలెండర్ని ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కావలి పట్టణ అధ్యక్షులు సూరగాని శ్రీనివాసులు గౌడ్,జంపాని వంశీగౌడ్, ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, సందు భరత్కుమార్ గౌడ్, యం.యస్.గౌడ్, లక్ష్మీప్రసాద్ గౌడ్, ఉప్పాల శీనయ్య గౌడ్, నాసిన ప్రసాద్గౌడ్,పరుచూరు మాలకొండరావు గౌడ్, పట్నం సుబ్రమణ్యం నాడర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కటౌట్లతో కావలిని ఆకట్టుకున్న సినిమా హాలు రోడ్డు





**కావలి, జనవరి 14 ప్రభాతవార్త** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కావలి గ్రామదేవత శ్రీ కళుగోళ శాంభవి మాత ఉత్సవానికి కావలి పట్టణ సినిమా హాలు రోడ్డును స్నేహ యూత్, ఫ్రెండ్లీ యూత్ నిర్వా హకులు పోటాపోటీగా దేవుళ్ల విద్యుత్ కటౌట్లు, విద్యుత్ దీపాల ప్రత్యేక అలంకారాలతో ముంచెత్తారు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి కళుగోళ శాంభవి ఆలయం వరకు విద్యుత్ కటౌట్లు, లైటింగ్ దేదీప్య మానంగా ప్రజల్ని ఆకర్షిస్తున్నాయి. మూడు రోజుల పాటు పోటీలు పడుతూ సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. సినిమా హాలు రోడ్డు జనంతో కిక్కిరిసిపోయింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సినిమా హాలు రోడ్డులో వడ్డిపాళెంకు చెందిన స్నేహ యూత్, ఫ్రెండ్లీ యూత్లు పెద్దఎత్తున విద్యుత్ లైటింగ్తో పా టు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటం తెలిసిందే. స్థానిక వెంకటేశ్వర థియేటర్ వద్ద ఒక సంస్థ, సాయిమహల్ దగ్గర మరొక సంస్థ పోటీలు పడుతూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ రెండిటికి వివిధ పార్టీల నేతలు మద్దతు ఇవ్వడంతో పోటీ తీవ్రతరమైంది. భారీ పోలీస్బందోబస్తు మధ్య ఈ రెండు సెం టర్లలో సాంస్కృతిక కార్యక్రమలు కావలిని ఆకర్షిస్తున్నాయి. ఈ సినిమా హాలు రోడ్డులో వాహనాల రాకపోకలు నిలిపివేశారు.

## ఘనంగా వీరాంజనేయస్వామి ఉత్సవాలు

**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న శ్రీ వీరాంజేయస్వామి దేవస్థానంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పునుగుంట శేషురెడ్డి దంపతులు వ్యవహరించారు. వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, జయప్రకాష్ స్వామి, నందకుమార్ స్వామి భక్తులు ఉన్నారు.

## వేడుకగా మనుబోలమ్మ గ్రామోత్సవం

**మనుబోలు, జనవరి 14 ప్రభాతవార్త** మండల కేంద్రమైన మనుబోలులో శనివారం ధూమ్ధామ్గా భోగి మంటలు వేశారు. శుక్రవారం రాత్రి నుండి శనివారం ఉదయం వరకు మనుబోలమ్మ గ్రామోత్సవం నిర్వహించారు. మనుబోలు గ్రామదేవత గంగమ్మ, నాగార్పమ్మ గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద విద్యుత్ అలంకరణతో దేవాలయం దేదీప్యమానంగా దర్శనమిస్తోంది. గ్రామదేవత గ్రామోత్సవం ప్రారంభోత్సవం మొదలు కాగానే గ్రామం అంతా భోగి మంటలు వేయడం విశేషం. గ్రామదేవతను టాకార్లలో అన్ని వీధుల్లో ఊరేగించారు. తప్పెట్లు, మేళతాళాలు, డిజే, బాణా సంచా శబ్దాలతో గ్రామోత్సవం దద్దరిల్లింది. గ్రామంలో పండుగ వాతావరణం గ్రామోత్సవంతో ఏర్పడింది. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భోగి పండుగ ఆహ్లాదంగా జరుపుకున్నారు. చికెన్ అమ్మకాలు, మాంసాహార అమ్మకాలు పూర్తిగా తగ్గిపోయాయి.

## శ్రీ అంకమ్మతల్లి ఆలయ నిర్మాణానికి విరాళం



**కందుకూరు,జనవరి14,ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో శరవేగంగా శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ పనులు సాగుతున్నాయి.శాసనసభ్యుడు మానుగుంట మహీధర్రెడ్డి నిర్మాణ పనులు పరిశీలిస్తూ విరాళాన్ని స్వీకరించడానికి ఆలయ కమిటీ సభ్యులనుఏర్పాటు చేశారు.ఈ ఏడాది మే,అక్టోబర్ నాటికి పూర్తిస్థాయిలో ఆలయ నిర్మాణ పనులు పూర్తిఅవుతాయని అంచనావేస్తున్నారు.మకర సంక్రాంతి సందర్భంగా పలువురు ఆలయ నిర్మాణ పనులకు విరాళాన్ని ఇవ్వడానికి ముందుకువచ్చారు.పబ్బిశెట్టి నరసింహస్వామి కుటుంబసభ్యులు 25,116లను అందించారు.శాసనసభ్యుడు మానుగుంట మహీధర్రెడ్డి కార్యాలయంలో ఆయనను కలిసి ఈ విరాళాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొడాలి కోటేశ్వరరావు,తల్లపనేని వెంకటేశ్వర్లుతో పాటు పబ్బిశెట్టి కుటుంబసభ్యులు హాజరైయ్యారు.

## ఎడ్ల పందేల ఏర్పాటు పరిశీలించిన రూరల్ డీఎస్పీ



కోవూరు, జనవరి 14 ప్రభాతవార్త : కోవూరులోని కొత్తూరు గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పందెం పోటీలను రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేక్షకులు, రైతులు సజావుగా శాంతియుతంగా ఈ పోటీలు జరిగేలా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు డి. వెంకటేశ్వరరావు, సుబ్బారావు, ఏఎస్సై సత్యనారాయణ, పోలీసులు ఉన్నారు.

## ఐకేర్,జమ్స్ల ఆద్వర్యంలో రక్తదాన శిభిరం



**జలదంకి,జనవరి14,ప్రభాతవార్తః**జలదంకి ఐకేర్ మిషన్,జమ్స్ స్వచ్చంద సంస్తల ఆద్వర్యంలో మండల కేంద్రమైన జలదంకిలో శనివారం ఉచిత రక్తదాన శిభిరం జరిగింది.స్తానిక పంచాయతి కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ యువత,వివిద రంగాలలో స్తిరపడిన ఉద్యోగులు రక్తదానం చేశారు.ప్రతి ఏడాది సంక్రాంతి పండుగను పురష్కరించుకొని స్వగ్రామానికి వచ్చేసిని వారు బ్లడ్ డొనేషన్లో పాల్గొనడం ఆనవాయితిగా వస్తుంది అందులో భాగంగానే ఏర్పాటు చేసిన శిభిరంలో వారందరు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి తమవంతు విజయవంతం చేయడం అందరిచేత కొనియాడబడింది.ఇండియన్ రెడ్క్రాస్ సొసైటి సహకారంతో జరిగిన శిభిరంలో ఐకేర్ మిషన్ అధ్యక్షుడు వద్దే శ్రీనాద్రెడ్డి మాట్లాడుతు ఇక్కడ చదివి ఎక్కడో ఉద్యోగాలు చేస్తూ పండుగవేళ ఇళ్ళకు వచ్చి ఒక మహత్తర కార్యక్రమంలో తాముసైతం అంటూ ముందుకువచ్చి పదుగురికి ఆదర్శంగా నిలుస్తున్న యువత చొరవను ఎంత కొనియాడినా తక్కువేనని అన్నారు.ఇతరులకు ప్రాణదానంచేసే రక్తదాన శిభిరంలో పాల్గొనడం ఎంతైనా ముదావహం ప్రతివక్కరు వారిని స్పూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.జలదంకి జెమ్స్ సంస్త చేస్తున్న పలుసేవాకార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయని మెచ్చుకున్నారు.భవిషత్లో వారు మరింత మెరుగైన కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోవాలని ఆకాంక్షించారు.మొత్తం 30మంది దానం చేసిన ఈకార్యక్రమంలో మండల రెడ్క్రాస్ కార్యదర్శి వాకా హజరత్రెడ్డి,కోశాదికారి పువ్వాడ.సురేష్కుమార్,జలదంకి జెమ్స్ నిర్వాహకులు వల్లంరెడ్డి .బాబుల్రెడ్డి,సురే.పవన్కుమార్రెడ్డి,వల్లంరెడ్డి.వేణుగోపాల్రెడ్డి,రామాల.శ్రీకాంత్రెడ్డి,వేణుగోపాల్రెడ్డి,కూరపాటి.శ్రీనివాసులరెడ్డి,వల్లంరెడ్డి.జగదీష్,సునీల్కుమార్రెడ్డి,శ్రావణ్కుమార్,సురేష్,మనోజ్కుమార్,మణి,రెడ్క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనందోత్సహాలతో బోగి



**జలదంకి,జనవరి14,ప్రభాతవార్తః** ఇళ్ళ ముంగిట ముచ్చటైన ముగ్గులతో ఆడపడుచుల సందడి,చిన్నారులు,యువత కేరింతలమధ్య సంక్రాంతి పర్వదిన మొదటి రోజు భోగ భాగ్యాలనిచ్చే బోగి పండుగను శనివారం మండలంలోని పల్లె వాసులు ఆనందోత్సహాలమధ్య సాంప్రదాయ బద్దంగా జరుపుకు న్నారు.తెల్లవారుజాము నుంచే బోగిమంటలువేసి ఆనందాన్ని పంచుకుంటూ రకరకాల రంగవల్లులతో వాకిళ్ళను తీర్చిదిద్దారు.తలంటు స్లానాలు పిండివంటలు వకటేమిటి పండుగనాటి పవిత్రతను చాటిచెప్పారు.పండుగకు తమ స్వగ్రామాలకు విచ్చేసినవారు,కొత్త అల్లుళ్ళు ఆడపడుచుల పలకరింపులతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడింది యువత వివిద క్రీడలలో పాల్గొని సంబరాలలో మునిగితేలారు.ఈమూడు రోజులు ఎంజాయ్ చేసేందుకు అందరు సంసిద్దులై వుండడం ముచ్చటగొలుపుతుందని పెద్దలుతమ ఆనందాన్ని వ్యక్తంచేయడం కనిపించింది.మొత్తం మీద గ్రామాలు సంక్రాంతి శోభతో అలరాలుతుండడం గమనార్హం.

## సచివాలయ సిబ్బంది,వాలింటర్లకు దుస్తులు పంపీణి



**బుచ్చి జనవరి 14ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని పదమూడో వార్డులో జొన్నవాడ దేవస్దానం చైర్మెన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు ఆయన సతీమణి కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ వారి కుటుంబసభ్యులతో కలిసి సచివాలయ సిబ్బందికి,వాలింటర్లకు దుస్తులు పంపీణి చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రజలకు,అధికారులకు,ప్రజాప్రతినిదులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి,కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్రెడ్డి సూచనలతో ముందుకు వెళుతున్న సచివాలయ సిబ్బందికి వాలింటర్లకు సంక్రాంతి పర్వదినం సందర్బంగా ఇలా సత్కరించడం ఆనందంగా ఉందని అన్నారు.అలాగే సచివాలయ సిబ్బంది,వాలింటర్లకు చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడుకి,పుట్టా లక్ష్మీకాంతమ్మకు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో పుట్టా ప్రదీప్ దంపతులు,కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

## బీదచే నూర్బాషా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**అల్లూరు జనవరి 14, ప్రభాతవార్త:** నూర్బాషా/దూదేకుల ముస్లీం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీం ఆధ్వర్యంలో శనివారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్రావు నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అల్లూరు మండలం ఇస్కపల్లి గ్రామం నందు సలీం బీదను మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నూర్బాషాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, భవిష్యత్తులో నూర్బాషాలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వపరంగా ఉన్న సంక్షేమ పథకాలను అందరికీ అందేఆ తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బీద మస్తాన్రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూర్బాషా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్బాషా, బాబర్జాన్, హుస్సేన్ సాహెబ్, మస్తాన్ సాహెబ్, యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్, షేక్ షరీఫ్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెల్లివిరిసిన తిప్పిరెడ్డి ధాతృత్వం





**వింజమూరు,జనవరి14ప్రభాతవార్త:** వింజమూరులోని ప్రముఖ రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం తిప్పిరెడ్డి చలమారెడ్డి-నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెలకొల్పిన ఒన్విలేజ్-ఒన్ఇండియా, మాతృదేవోభవ సౌజన్యంతో శనివారం వింజమూరులోని పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ట్రస్ట్ చైర్మెన్స్ డాక్టర్ తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, నారపరెడ్డిలు తమ సొంత నిధులతో సమకూర్చిన దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పురిటిగడ్డ రుణం తీర్చుకునేందుకు తమ తలిదండ్రుల పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి తమకు తోచినంత సేవా కార్యక్రమాలను చేపడుతున్నా మన్నారు . తన చిన్ననాటి తీపిగుర్తులను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు .రాజకీయాలకు , పదవులకు తాను దూరంగా ఉంటానని, 1979లోనే రాజకీయరంగంలో రావాలని ఆనాటి పెద్దలు కోరగా తాను సున్నితంగా తిరస్కరించానన్నారు. బాధ్యత గల డాక్టర్ వృత్తిలో అన్ని దేశాలను తిరిగానని వైద్యవృత్తి తనకు ఆనందాన్ని ఇచ్చిందన్నారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏటా జ్ఞాపకార్థం తమ స్వగ్రామానికి వచ్చి ఇక్కడ తమ ఆత్మీయ బంధువులతో పండుగను జరుపుకోవడం ఎంతో ఇష్టమన్నారు .తాను ఇతర దేశాల్లో ఉన్న సమయంలో తమ తల్లిదండ్రులకు ఎంతో ఆప్యాయంతో దగ్గరకు తీసుకొని వైద్యసేవలందించిన డాక్టర్ మాశిలామణి ఎంతో సహృదయం కలిగిన వైద్యుడన్నారు. ఇలా ఎంతో మంది తమ కుటుంబంపై చూపిన ఆధరాభిమానాలతో తాము ఇంతవారిమయ్యామన్నారు. తమ తండ్రి అడుగుజాడల్లో నడవడం తమకు ఆనందంగా ఉందన్నారు. వింజమూరుకు మరెన్నో సేవలు చేస్తామన్నారు .తమ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం, పేదలకు దుస్తులు పంపిణీ , తాగునీటి బోర్లు ఏర్పాటు ఇలా ఎన్నో కార్యక్రమాలను చేపడతామన్నారు. తమ కుమారులు కూడా వివేకానంద స్వామి స్పూర్తితో ఒన్విలేజ్-ఒన్ఇండియా పేరుతో సేవా కార్యక్రమాలను అందిస్తున్నారన్నారు .అనంతరం జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి డాక్టర్ కృష్ణారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. తమ ట్రస్ట్కు అండగా ఉన్న డాక్టర్ మాశిలామణిని కృష్ణారెడ్డి శాలువాలు , పూల మాలతో ఘనంగా సన్మానించారు .ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు తిప్పిరెడ్డి నారపరెడ్డి, ఎంపిపి ఇనగనూరి మోహన్రెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, ఉప సర్పంచ్ మిడదాల జయలక్ష్మి, బిజెపి నాయకులు గున్నం ప్రసాద్రెడ్డి, యల్లాల రఘురామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దూరు రాజగోపాల్రెడ్డి ,నాయకులు మిడదాల రాజారెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, కరకల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి - ప్రాణదాతలుగా మారండి



**వింజమూరు,జనవరి14ప్రభాతవార్త:** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వీరదిమ్మ మనోహర్రెడ్డి, బుర్రా వంశీకృష్ణారెడ్డిల మిత్ర బృందం పేర్కొన్నారు. శనివారం వింజమూరులోని వివేకానంద జూనియర్ కళాశాల ప్రాంగణంలో వీరదిమ్మ మనోహర్రెడ్డి, బుర్రావంశీకృష్ణారెడ్డిల జ్ఞాపకార్థం వారి మిత్ర బృందం రెడ్క్రాస్ సొసైటీ వింజమూరు చైర్మెన్ మద్దూరి గోపాల్రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో సుమారు 150మంది రక్తదానం చేశారు. ఈసందర్భంగా వారు మిత్ర బృందం మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులు ఒకరు రోడ్డు ప్రమాదంలో, మరొకరు లివర్వ్యాధితో అతిచిన్న వయసులోనే ప్రాణాలు విడిచారని వారి జ్ఞాపకార్థం మిగిలిన స్నేహితులందరూ ప్రతి ఏటా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి పెద్ద ఎత్తున రక్తాన్ని సేకరిస్తున్నారన్నారు. రక్తదానం చేయడమంటే మరొకరికి ప్రాణదానం చేయడమేనన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ రక్తం దానం చేయాలన్నారు. మన శరీరంలోని రక్తం అన్ని కణాలను పోషించడమే కాకుండా అవసరమయితే బయటవారి ప్రాణాలను కూడా కాపాడగలదన్నారు.రోడ్డు ప్రమాదంలో భారీగా రక్తం పోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్పుడు మనం ఇచ్చే రక్తం వలన బ్రతుకుతాడన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడేవారికి రక్తం ఆయుష్షును ఇస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తం దానం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో శివకోటారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, భాస్కర్రెడ్డి, వంగాల కిషోర్రెడ్డి, బయపురెడ్డి రామసుబ్బారెడ్డి,రాజేష్, వారి మిత్రబృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ జీవో ప్రతుల్ని తగులబెట్టిన సిపియం నేతలు



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.1 ప్రతులను శనివారం సిపియం ఆధ్వర్యంలో భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. కావలి పట్టణ వెంగళరావునగర్లో జరిగిన భోగి మంటల్లో ప్రభుత్వ జీవో ప్రతులను తగులబెట్టారు. ఈ సందర్భంగా సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. ప్రజా ఉద్యమాలను అణిచివేసే విధంగా వున్న ఈ ప్రభుత్వ జీవో ప్రతుల్ని దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. సియం జగన్రెడ్డి తీసుకొచ్చిన ఈ జీవో వల్ల ప్రజలు హక్కుల్ని కోల్పోతారన్నారు. పురాతన జీవోలను తీసుకొచ్చి ప్రజా పోరాటాలను అణగదొక్కాలని రాష్ట్ర ప్రభుత్వం చూడటం దుర్మార్గమన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగించిన ప్రభుత్వాలు ఏవి అధికారంలోకి రాణించలేకపోయాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు కె.చెన్నయ్య,పి.శ్రీనివాసులు, పి.రఘు, డివైఎఫ్ఐ నాయకులు పి.పెంచల నరసింహం, వి.వేణు, పి.కోటేశ్వరరావు, వినయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



**సంగం జనవరి 14 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీరామచంద్రాపురం కాలనీలో సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని సమరసతాసేవ పౌండేషన్ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి సమరసతాసేవా పౌండేషన్నిర్వాహకులు చెంచురెడ్డి, వైసిపి నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో పలువురు మహిళలు కోలహలంగా పాల్గోని ముగ్గులు వేశారు.

## విష్ణాలయంలో అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం



కావలి, జనవరి 14 ప్రభాతవార్త కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీకాంత స్వామి (విష్ణాలయం) ఆలయంలో శనివారం గోదా దేవి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆల య వంశపారంపర్య అర్చకులు నారాయణం రామా చార్యులు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రో చ్చారణల మధ్య గోదాదేవి కళ్యాణం కనులవిందుగా జరిగింది. భోగి రోజున జరుపుతున్న గోదాదేవి కళ్యాణం విశిష్టతను ఆలయ అనువంశిక అర్చకులు నారాయణం రామాచార్యులు భక్తులకు తెలియ జేశారు. భక్తిశ్రద్ధలతో భక్తులు గోదాదేవి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆక్వాకల్చర్ కంపెనీ అధినేత వేలూరి జయ చంద్రనాయుడు దంపతులు, మహిళలు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.



















## క్రీడాస్ఫూర్తి తప్పనిసరి



**కోవూరు, జనవరి 14 ప్రభాతవార్త :** క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ ప్రాథమిక దశ నుంచి క్రీడల పట్ల మక్కువ చూపాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం పెద్ది ప్రభావతి మెమోరియల్ కోవూరు మండల స్థాయి షటిల్ పో టీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు తప్పకుండా క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా గెలుపు ఓటమిలను సమానంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రతి క్రీడాకారునికి క్రమ శిక్షణతో పాటు క్రమం తప్పని శిక్షణ అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడలను మరింత బలోపేతం చేసేలా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కూడా సారించారన్నారు. ట్రస్టు నిర్వాహకులు ఈ సంక్రాంతి పర్వదినం సందర్భంగా యువతకు ఇటువంటి పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసిం హులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డిలు మాట్లాడుతూ కోవూరు మండలం క్రీడలకు పుట్టినిల్లు అని ఈ ప్రాంతానికి చెందిన అనేక మంది క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొందారన్నారు. అటు వంటి వారిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఈ విధమైన పోటీలు జరు పుకోవడం మన సాంప్రదాయం అన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలుపు, ఓటమిలు సమానంగా తీసుకుని ముందుకు సాగాల న్నారు. మొత్తం ఈ పోటీల్లో మండల వ్యాప్తంగా 45 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు నవీన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలు తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు నగదు పారితోషకంతో పాటు మెమెంటోలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోకోవూరు సీఐ కె. రామకృష్ణారెడ్డి కోవూరు ఎస్సై ట్రస్టు నిర్వాహకులు పెద్ది మారుతి నాగార్జున హాతేష్ తన్నె సుమో జవహర్ నిఖిల్,వెంకటేశ్వరరావు, క్రీడాకారులు , సాయి, రవితేజ, నిఖిల్, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు. అనంతరం పోటీలను ప్రారంబించిన అధికారులు, నేతలు సరదాగా ఒక గేమ్ ఆడి క్రీడాకారులను ఉత్సా హ పరిచారు.







## రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత చీరాల స్టువర్టుపురం జట్టు





**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు రోడ్డు అరవింద రైసుమిల్లు ప్రాంతంలో మంగళవారం సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఎడ్ల పోటీల్లో బాపట్ల జిల్లా స్టువర్టుపురం గ్రామానికి చెందిన బి. జయంతిఎడ్ల జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకొంది. ఈ సందర్భంగా విజేతలకు అనపల్లి కన్వెన్షన్ సెంటర్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త అనపల్లి అశోక్‌కుమార్ రెడ్డి బహుమతులను అందచేశారు.

**విజేతలు వీరే...**బాపట్ల జిల్లా స్టువర్టుపురం గ్రామానికి చెందిన బి. జయంతిఎడ్ల జట్టు మొదటి బహుమతిని కైవసం చేసుకొంది. ఈ బహుమతిని నారపరెడ్డి రాధాకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి తమ్ముడు శ్రీనివాసులురెడ్డిచే రూ.15,116 , వెండి కప్పును అందచేశారు. అదే విధంగా రెండో బహుమతి సాధించిన ఆఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామానికి చాముండేశ్వరి సీ ఫుడ్స్ ఎట్ల జట్టుకు దండి వీరరాఘవయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి సుబ్బమ్మ, కుమారులు రూ.13,116 అందచేశారు. దివంగత పెద్ది ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మారుతి నాగార్జున, కుటుంబ సభ్యులు నిఖిల్ , లు వెండి కప్పును తృతీయ బహుమతి సాధించిన నెల్లూరుకు చెందిన జయశ్రీ ఆంజనేయస్వామి ఎడ్ల జట్టు సాధించారు. ఈ జట్టుకు రూ.10,116లను దివంగత గాదిరాజు ప్రభాకర్‌రావు జ్ఞాపకార్థం వారి తమ్ముడు గాదిరాజు భాస్కర్‌రావు తనయుడు జీవన్‌కృష్ణ అందచేయగా వెండి కప్పును దివంగత పొబ్బారెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డిలు అందచేశారు. ఈ సందర్భంగా ఎడ్ల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న రైతులకు ప్రముఖపారిశ్రామిక వేత్త అనపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి సహకారంతో నిర్వాహకులు ఉచిత భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నేతలు , ఎం. రమణారెడ్డి,పాటు రాష్ట్ర నలుమూలల నుంచి ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో అభిమానులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి భారీ విరాళం



**కందుకూరు,జనవరి14,ప్రభాతవార్త** కందుకూరు మండలం పలుకూరు పంచాయతీ పరిధిలోని పత్తి_పాటివారిపాలెం గ్రామంలో బాలసుబ్రహ్మణ్యస్వామిఆలయ నిర్మాణానికి టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ విరాళాన్ని ప్రకటించారు.భోగిపండుగ సందర్భంగా గ్రామస్తులు ఆయన కార్యాలయంలో శనివారం కలిసారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రాజేష్ విరాళం ఇవ్వడానికి రాజేష్ ముందుకు వచ్చారు.గ్రామస్తులకు 2లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు.వారు రాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడపాటి అనీల్‌కుమార్,పొడపాటి వంశీ,మద్దినేని రాఘవయ్య,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్స్



వింజమూరు,జనవరి14ప్రభాతవార్త:వింజమూరు గంగమిట్ట సమీపంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన ఎంఎంసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ జంపానికుమార్, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మండల కన్వీనర్ రేవనూరి శ్రీనివాసులురెడ్డి, వైసిపి ప్రచార కార్యదర్శి అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎంఎంసిఎల్ వ్యవస్థాపకులు అబ్దుల్ సలాం , ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు నజీర్‌లు హాజరయ్యారు. వారం రోజులుగా నిర్వహించిన టోర్నమెంట్స్‌లో అలీం 11టీమ్ విన్నర్‌కాగా, వసీం 11టీం రన్నర్‌గా నిలిచింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ ఎంఎంసిఎల్ 13సంవత్సరాలుగా నిరంతరాయంగా టోర్న మెంట్స్‌ను నిర్వహిస్తూ ఎంతో మంది క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చిందన్నారు .భవిష్యత్తులో కూడా క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తూ వెన్నంటి ఉండి వారికి చేదోడువాదోడుగా ఉంటుందన్నారు. కాగా విజేతలైన వారికి ఎమ్మెల్యే మేకపా టిచంద్రశేఖర్‌రెడ్డి ప్రథమ, ద్వితీయ స్థానాల వారికి నగదు బహుమతులను అందజేయగా ఎస్ఐ గెలుపొందిన వారికి అందజేశారు. అతిథులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు . ఈకార్యక్రమంలో సద్దాం, ఖాజా, షరీఫ్, మున్నా, సుభాని, గంగమిట్ట యూత్ పాల్గొన్నారు.




## వింజమూరులో ఘనంగా భోగి సంబరాలు

**వింజమూరు,జనవరి14ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో శనివారం భోగి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే వేకువజామున భోగిమంటలు వేశారు. అనంతరం ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. కొత్త అల్లుళ్ళు, కోడళ్ళతో సంతోషాలతో గడిపారు. అందరి ఇళ్ళముందు రంగురంగుల రంగవల్లులతో అలరించారు. ఎంతో ఆనందంతో పండుగను జరుపుకున్నారు.

## ముగిసిన ఫుట్‌బాల్ పోటీలు



**బిట్రగుంట, జనవరి 14 ప్రభాతవార్త** బిట్రగుంట రైల్వే ఇంగ్లీషు మీడియం గ్రౌండ్ నందు జరుగుతున్న అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ క్రీడాపోటీలు శనివారం సాయంత్రం ముగిశాయి. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, నాగులవరం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కాంద్ర సతీష్‌నాయుడులు పాల్గొని విజేత అయిన లిటిల్ ఇంగ్లాండ్ బిట్రగుంట జట్టుని అభినందించి షీల్డ్, నగదు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫుట్‌బాల్ క్రీడలో ఈ ప్రాంతం నుండి జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా ఖ్యాతిగడించిన వారు వుండటం గర్వకారణమన్నారు. తమవంతు సహాయ సహకారాన్ని ఎల్లప్పుడు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంద్ర సతీష్‌నాయుడు యువనేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతి, పీట్ల ప్రత్యూష్, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## డిఎల్ఎన్ఆర్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బుచ్చి జనవరి 14 ప్రభాతవార్త** స్నేహనికన్న మిన్న లోకనా లేదు రా...... కడదాక నీడలాగా నిను వీడిపో దురా....నీగుండెలో పూ చేటిది... నీస్వాసగా నిలిచేటిది ఈ స్నేహమొకటేనురా....అంటు పూ ర్వ విద్యా ర్థులందరు సంక్రాంతి ప ర్వదినాని కలుసుకొని అప్యా య తాను రాగులు పంచుకున్న అ పూర్వ సంఘటన బుచ్చిలో జరిగింది.బుచ్చిరెడ్డిపాళెం డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో 1998-99 పదోతరగతి చదివిన పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం జరిగింది.21 సంవత్సరాల తరువాత బాల్యమిత్రులందరు ఒక్క చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా వుందని పూర్వ విద్యార్థులు పేర్కున్నారు.చిన్ననాటి మధు స్మృ తులు....వేగంగా సాగిపోయినకాలం...ప్రస్తుత ఉన్న పరిస్థితులు అన్ని నెమరు వేసుకుంటు ఒకరినొకరు అప్యాయతగా పలకరించుకున్నారు.భౌతికంగా దూరమైన గురువులను గుర్తు చేసుకున్నారు.తిరిగిరాని లో కాలకు వెళ్లిపోయిన స్నేహితుల కోసం కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. తమ వద్ద చదువుకున్న శిష్యులు ఉన్నత స్థాయిలో ఉంటే చూచి సంతోషించే వారు మొదటి ఉపాధ్యా యులు,తలిదండ్రులు వారి ఆశయాలకు అణగుణంగా ఉన్నామని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్ననాటి గురు వులను సన్మానించారు.వ్యాయామోపాధ్యాయులు గురవయ్య, ఉపాధ్యాయులు కొండయ్య, వెంకటేశ్వర్లు,మాణిక్యమ్మ, జయబాల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి సంబరాలు

**చేజర్ల, జనవరి14ప్రభాతవార్త:** మండలంలో భోగి సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. ఏడాదికి ఒకసారి జరిగే సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామాల్లో పండుగను ఘనంగా నిర్వహించారు. అయితే ఈ ఏడాది మునుపటి వాతావరణం కనిపించలేదు. శనివారం తెల్లవారుజామున భోగిమంటలు వేసి తలంటుస్నానాలు చేసి చిన్నారులను భోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు. పండుగ శనివారం రావడంతో మాంసం దుకాణాల వద్ద పెద్దగా రద్దీ కనిపించలేదు. ఉద్యోగ, వ్యాపార రీత్యా ఇతర ప్రాంతాల్లో ఉంటున్న అందరూ వచ్చి గ్రామాల్లో కుటుంబ సభ్యులతో కలసి పం డుగను జరుపుకున్నారు.